# ఎంసీఏకు తానా ఫౌండేషన్ సభ్యుల విరాళం

**రేపల్లె టౌన్, న్యూస్‌టుడే:** రేపల్లె ఎంసీఏకు తానా ఫౌండేషన్ సభ్యుడు బొడ్డు శేషారావు లక్షా 57 వేల రూపాయలను అందజేశారని మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్(ఎంసీఏ) కార్యదర్శి డాక్టర్ వి.ప్రకాశరావు తెలిపారు.



తాగునీటి పథకం కోసం గ్రామసభ్యులకు చెక్ అందిస్తున్న ఎంసీఏ సభ్యులు

స్థానిక ఎంసీఏ హాల్లో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంసీఏకు బొడ్డు శేషారావు తండ్రి బొడ్డు సుబ్బారావు రూ.15 వేలు విరాళంగా అందించారన్నారు. విరాళాలను పట్టణానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి ఎస్.నాగ సాయి ప్రసన్నకు సాయంగా రూ.15 వేలు, ప్రకాశం జిల్లా సంతనూతలపాడు గ్రామంలో తాగునీటి పథకంకోసం ఆర్థిక సాయంగా రూ.లక్షా 57 వేల చెక్కు అందజేశామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జి.రామకృష్ణ, రత్నాకరబాబు, జి.బాపారావు, డాక్టర్ ప్రభాకరరావు పాల్గొన్నారు.